

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 07 నవంబర్ 2025 పేజీలు 8




17% తేమ వచ్చే విధంగా ధాన్యం ఉండాలి

ధాన్యం రాశులు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు త్వరగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని
# ఆరబెట్టాలి

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:**
వర్షాలు తగ్గినందున 17% తేమ వచ్చే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు. సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఇందుకుగాను అవసరమైన లారీలు, హమాలీలు,కాంటాలు అన్నిసిద్ధంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.గురువారం ఆమె నల్గొండ మండలం, జి.చెన్నారం, చర్లపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితిని పర్యవేక్షించారు.ముందుగా జి. చెన్నారం వెళ్లిన జిల్లా కలెక్టర్ అక్కడ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దాన్యం , తేమ శాతం అన్ని వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకు న్నారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందుకు ఎక్కువ లారీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీరియల్ నంబర్ తో సంబంధం లేకుండా సరైన (మిగతా వార్త 2వ పేజీలో)

## అట్టహాసంగా జోనల్ క్రీడలు
# ప్రారంభం

- క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే జోనల్ మీట్‌లు
- క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదుగుతున్న విద్యార్థులు
- అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్



**నడిగూడెం మేజర్ న్యూస్ :**
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు స్థాపించి నాలుగు దశాబ్దాలు గడిచిందని ఎంతోమంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకుంటూ ఒకవైపు విద్యలో మరోవైపు క్రీడారంగంలో రాణిస్తూ విజయాలను సొంతం చేసుకుంటున్నారని అన్ని సొసైటీల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భూక్య సక్రు నాయక్ అన్నారు. గురువారం నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గురుకులాల్లో చదువుకునే అవకాశం కలగడం ఎంతో అదృష్టం అన్నారు. ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వము 1,50,000 రూపాయల వరకు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు.కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతున్నట్లు పేర్కొన్నారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా బ్యూరో**
సైబర్ జాగరుకత దివాస్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్పీ శంత్చంద్ర పవర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి రోజు దేశ వ్యాప్తంగా అనేక మంది సైబర్ నేరగాళ్లు బారిన పడి మోసాలకు గురవుతున్నారనీ,వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్గిఉండమే ఉత్తమ మార్గంఅని జిల్లా ఎస్పీ అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా సులభంగా మోసపోయేది సైబర్ నేరగాళ్ల ద్వారానే అని అన్నారు.కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని ,సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసంచేస్తున్న విధానాన్ని కళాశాల విద్యార్థినులకు తెలియజేశారు. ప్రస్తుత కాలంలో జరుగుతున్న నేరాలుఅయిన ఏపీకే ఫైల్స్ వాట్సప్ లో ఫార్వర్డ్ చేస్తున్నారు, ఈ ఏపీకే ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుందని అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తుంచుకోవాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు గమనించి మీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలిఅని పేర్కొన్నారు.ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. గ్రూప్‌లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దనీతెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్‌సిఆర్‌పి ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారని తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమ%శీ%లో సైబర్ క్రైమ్ డీఎస్పీ



లక్ష్మీనారాయణ ఎస్బీ సీఐ రాము,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఐ విష్ణు,కళాశాల విద్యార్థినులు తదితరులున్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ల గంతలు కట్టుకొని నిరసన

నల్గొండ ప్రతినిధి, మేజర్ న్యూస్




స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటీ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులను చదువుకు దూరం చేయడం కోసం కంకణ గట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు,పారామెడికల్ బీటెక్,పీజీ కళాశాల యజమాన్యాలు సమ్మె కళాశాలలో విజిలెన్స్ దాడులు చేస్తున్నార న్నారు. పేద,మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం ప్రైవేట్ కళాశాలలపై కోపంతో పంతాలకు పట్టింపులకు పోతూ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరపకుండా,వారి చర్చలు సఫలం కాకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న సందర్భంలో విద్యార్థులు సిలబస్ కోల్పోయే ప్రమాదం ఉందని తక్షణమే వారితో చర్చలు జరిపి ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సజావుగా కళాశాలలో తెరిచే విధంగా చేయాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోఅన్నియూనివర్సిటీలలో జరిగే డిగ్రీ పరీక్షలు సెవిఎస్టర్ పరీక్షలు వాయిదా వేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రియాజ్,టిల్లు, శివశంకర్,వరుణ్,సాయి వెంకట్, మహేష్,ఆరీఫ్,పహద్,సందీప్ దీక్షిత్ కోటేష్,వినయ్, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని ఆరబెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

తేమవచ్చిన అన్ని కుప్పలను కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు. కొనుగోలు చేసి సంచులలో నింపిన ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని, ఒకవేళ వర్షం వస్తే తడవకుండా చూడాలని ఆదేశించారు. టార్పాలిన్లు, వేయింగ్‌మిషన్స్, వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూమెంట్ రిజిస్టర్ ను, దాన్యం వచ్చిన రిజిస్టర్లను పరిశీలించారు. లారీల సమస్య ,ఇతర ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం కలెక్టర్ చర్లపల్లి లోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముఖానికి మాట్లాడడమే కాకుండా, సరైన తేమ రావాలంటే ధాన్యాన్ని రాశులుగా పోయకుండా విప్పదీసి ఆరబెట్టాలని చెప్పారు. ఈ కేంద్రంలో తేమశాతం 17 ఉన్న రైతుల ధాన్యం కుప్పలు ఎక్కువగా ఉన్నందున, తక్షణమే ఈరోజే 10 లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు పంపించేలా చూడాలని పవర్సరఫరాల డిఎం గోపికృష్ణను ఆదేశించారు .ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సరైన తేమ, నాణ్యతా ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలం దండెంపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం తేమ,నాణ్యత,తదితర వివరాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీని వాస్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఎస్ఓ వెంకటేష్ ,పౌరసరఫరాల డిఎం గోపికృష్ణ, తహసిల్దార్ పరశురామ్ తదితరులు ఉన్నారు.

## వైన్స్ లను ఊరు బయట తరలించాలని కలెక్టర్ కి వినతి

భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న వైన్స్ లను ఊరు బయట ఏర్పాటు చేయాలని గురువారము భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కు చెందిన నేతాజీ యువజన సంఘం, పద్మశాలి యువజన సంఘం, వివేకానంద యువజన సంఘం, పద్మశాలి మహాజన సంఘం,కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం, పద్మశాలి చేనేత కార్మిక సంఘం మరియు పలువురు నాయకుల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గునీగంటి రమేష్ గౌడ్, సార బాలయ్య గౌడ్,సీత శ్రీరాములు ,శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, వంగూరి రాజు, బోడిగే లింగంగౌడ్, గునీగంటి మల్లేష్ గౌడ్, వంగూరి పెంటయ్య, కోయడ నరసింహ గౌడ్, పాండు , నరసింహ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో త్రాగునీరు

మర్రిగూడ , మేజర్ న్యూస్:



మండలంలోని కమ్మగూడ గ్రామపంచాయతీ పరిధి, భీమ్లా తండాలో కొంత కాలంగా నీటి సమస్య ఉండడంతో కమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ మార్నేని నిర్మల లుర్థయ్య ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బోర్ మోటార్ ఏర్పాటు చేయించి వారి నీటి సమస్యను తీర్చారు. అనంతరం తండావాసులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్నేని నిర్మల లుర్థయ్య, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ కిషన్, ప్రశాంత్, రమావత్ రెడ్డి, భగ్న తదితరులున్నారు.

## తాళ్లూరి రమేష్‌కు ఘన నివాళి

నేరేడుచర్ల, మేజర్ న్యూస్



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కు చెందిన బీసీ నేత తాళ్లూరి రమేష్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో బుధవారం నేరేడుచర్ల లో జరిగిన సంతాప సమావేశంలో బీసీ హక్కు సాధన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉమ్మడినేరేడుచర్ల మండలానికి తన తో పాటు జేఏసీ కో కన్వీనర్ గా వ్యవహరించి ఉద్యమంలో ముందుండి పనిచేశారని, బీసీ ఉద్యమకారుడుగా తనదైన శైలిలో ప్రతిస్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే వారిని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గీత పరివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య పాలకూరి బాబు ఎ లక్ష్మి సోమగాని రామన్న కొమర్రాజు వెంకట్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బెల్లంకొండ గోవిందు గౌడ్ నాగమణి పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ యూనిఫార్మ్ పంపిణీ

నేరేడుచర్ల, మేజర్ న్యూస్



లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో గురువారం దాసారం పాఠశాలలో రూ. 26,500 విలువగల స్పోర్ట్స్ యూనిఫార్మ్ పంపిణీ కార్యక్రమంప్రధాన కార్యదర్శిలయన్ షేక్ యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ బట్టు మధు,లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం నిరంతరం సేవలు అందిస్తుందని, విద్యార్థులు కృషి చేసి ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి ,ఉపాధ్యక్షులు లయన్ సూర్య నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు పుల్లయ్య,రిటైర్డ్ హెచ్ఎమ్ నాయని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జోనల్ క్రీడలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)



గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. అగసార నందిని క్రీడల్లో ఏ స్థాయికి ఎదిగారు అనే విషయాన్ని గుర్తు చేస్తూ సదరు క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనపరిచేందుకు గాను గురుకుల పాఠశాలల్లో జోనల్ స్థాయి మీట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఛాంపియన్ షిప్ సాధిస్తున్నది సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు అని అన్నారు. క్రీడా స్ఫూర్తి అవసరం అన్నారు. ఆత్మవిశ్వాసము,క్రీడా స్ఫూర్తి క్రీడాకారులను ఉన్నత స్థాయికి ఎదిగేలా చేస్తుందన్నారు. విద్యార్థుల లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని కోరారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమ శిక్షణతో చదువుకోవాలని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభను చాటుకునేందుకు క్రీడల్లో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గెలుపు, ఓటములను పక్కకు పెట్టి పాల్గొనడం ప్రధానమని భావించాలన్నారు. రాష్ట్రంలో 268గురుకుల పాఠశాలలోఉండగా అందులో 28పాఠశాలల్లో స్పోర్ట్స్ అకాడమీలు ఉన్నాయన్నారు. 30 చోట్ల మహిళా డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జోనల్ మీట్ సందర్భంగా 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొనిఎంతో చక్కగామార్చ్‌ఫాస్ట్ నిర్వహించారన్నారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు కూడా ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. మంచి ప్రణాళికతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. బలమైన లక్ష్యం ఎదిగేందుకు తోడ్పడుతుందన్నారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. వారిని ప్రోత్సహిస్తూ చదువులో ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం ప్రారంభించడానికి ముందు సక్రు నాయక్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, గురుకుల విద్యాలయాల సంస్థ ఫౌండర్ ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా, స్పోర్ట్స్ జెండా, సొసైటీ జెండాలను ఆవిష్కరించారు. క్రీడలను ప్రారంభించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సూర్యాపేట,నల్లగొండ జిల్లాలోని నడిగూడెం, మఠంపల్లి, నకిరేకల్, డిండి,నిడమనూరు, కొండమల్లేపల్లి,జీవి గూడెం,కట్టంగూర్, సూర్యాపేట పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సిహెచ్ పద్మ, నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలపాటి వాణి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ ఉపేందర్ రావు, యస్ఐ జి. అజయ్ కుమార్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ నాయక్, ఆయా పాఠశాలల ప్రధాన ఆచార్యులు విద్యాసాగర్, అరుణ, సుష్మ, శ్రీరామ్, కృష్ణా నాయక్, వరలక్ష్మి, డి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**చిట్యాల,మేజర్ న్యూస్:**

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూములను సర్వే నెంబర్ 201లలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం, కాలుష్య పరిశ్రమ ఏర్పాటుకు జాతీయ రహదారి నుండి 100 ఫీట్ల వెడల్పు తోటి తారు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారని సర్వేనెంబర్ 199, 200 లో ఏర్పాటు చేసిన హెూటల్ నిర్మాణం కొంత దేవాలయ భూమిని ఆక్రమించి నిర్మాణం చేశారని నవంబర్ 4న నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి కి ,ఆర్డిఓ ,చిట్యాల ఎమ్మార్వో, గ్రామ కార్యదర్శి , దేవాదాయ అధికారులకు పలుమార్లు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, పెద్ద కాపర్తి మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్న స్వామి గౌడ్, తదితరులు ఫిర్యాదు చేయడం జరిగింది. అందులో భాగంగా గురువారం నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, ఈవో నాగిరెడ్డి, ఇన్చార్జి తాహసిల్దార్ విజయ, ఆర్ ఐ అమరేందర్ రెడ్డి తదితరులతో కలిసి ఆర్డిఓ ఈ భూములను పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ పది రోజులో ఫిర్యాదుదారులతోపాటు దేవాలయ భూములకు నాలుగు వైపులా ఉన్న రైతులకు నోటీసులు అందించి నాలుగు దిక్కుల హద్దురాళ్లు ఏర్పాటుచేసి హెచ్చరిక బోర్డులను కూడా పెడతామని అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామానికి చెందిన ఏర్పుల యాదయ్య, మాచర్ల యాదగిరి, పొట్ల పెల్లి చిన్న లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**



గీత వృత్తి కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గీతా పనివాళ్ల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొండ కోటయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకూరి బాబు గురువారం మండల కేంద్రమైన గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ బండ కవితకి మెమోరాండం ఇచ్చారు.. రాష్ట్రంలో ప్రమాదశాత్తు చెట్లపై నుంచి పడి మరణించిన మరణించిన మరియు ఇక వికలాంగులైన గీత కార్మికుల కుటుంబాలకు ఇవ్వవలసిన 13 కోట్ల రూపాయల ఎక్స్గ్రేసియా బకాయిలు తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్రంలో కళ్ళు గీత సహకార సంఘముల ద్వారా వన పెంపునకు ఐదు నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని గీతా వృత్తిదారుల కుటుంబ లకు ఇవ్వాలని గీత కార్మికుల కుటుంబాలకు విద్య వైద్యం గృహవసతి కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో గీత పనివాళ్ల సంఘం జిల్లా నాయకులు జనగాం సాంబయ్య సోమ గాని రామన్న మోహన్ రంగా వినోదు పగిడాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే సొంతింటి కల సాకారం..

**చివ్వేంల, మేజర్ న్యూస్.**



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్.అన్నారు.గురువారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామం లోనిదారోజు కలమ్మ లబ్ధిదారి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పాల్గొని ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాలకులు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా రాష్ట్రాన్ని అప్పులపాలుజేశారని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ యువ నాయకులు బొల్లి కొండ సైదులు,వినోద్ చారి,నారాయణచారి,కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## బిసిల 42 శాతం రిజర్వేషన్ కోసం మౌన దీక్ష

**తిరుమలగిరి మేజర్ న్యూస్ :**



తెలంగాణ రాష్ట్రం లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ తిరుమలగిరి చౌరస్తాలోని పూలే విగ్రహం వద్ద బిసి సంఘం ఆధ్వర్యంలో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి సంఘం నాయకులు మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. 42శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యం గా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ, మాజీ ఎంపిపిలు కొత్తగాట్టు మల్లయ్య, కొమ్మినేని సతీష్, కందుకూరి ప్రవీణ్,వంగరి బ్రహ్మం, రాము గౌడ్, చేను శ్రీను,బాలకృష్ణ,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఛాన్స్‌లర్‌గా డాక్టర్ పావులూరి సుబ్బారావు బాధ్యతలు స్వీకరణ

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



విజ్ఞాన్స్ యూనివర్సిటీ నూతన ఛాన్స్‌లర్‌గా ప్రముఖ శాస్త్రవేత్త, అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ పావులూరి సుబ్బారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. గురువారము ఆయన సమావేశంలో మాట్లాడుతూ "విశ్వవిద్యాలయాలు కేవలం విద్యాపరమైనవిగా మా త్రమే కాక, పరిశ్రమాత్మక దృక్పథం కలిగినవిగా కూడా ఉండాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి చేర్చడం నా లక్ష్యం. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, విలువాధారిత విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాననన్నారు. విసమాజ అభ్యున్నతికి విజ్ఞాన్ యూనివర్సిటీ మాదిరిగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, మాజీ డీజీపీ, విజ్ఞాన్స్ వర్సిటీ అడ్వైజర్ డాక్టర్ మాలకొండయ్య, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ దిరిశాల విజయరాము, డీన్లు, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా సుమంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**



స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు నూతన మం డల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో )గా దేవి రెడ్డి సుమంత్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

**రామన్నపేట, మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్ హాజరై లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకి కల్పించే వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి, విద్యార్థులకి, రిసోర్స్ పర్సన్ తో చర్చించి, లీగల్ సెల్ ఉపయోగాలు తెలిపారు. అక్కడ విద్యార్థులకి ఉన్న ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకి సంబంధించి ఉన్న సమస్యలు పరిష్కారం కోరారు. అనంతరం అక్కడి విద్యార్థులకి చేస్తున్న ఫిజియోథెరపీ సౌకర్యం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియోథెరపీస్ట్ శ్వేత, విద్యార్డులు ఉన్నారు.

## రాపోలు యాదగిరి ఆర్థిక సాయం

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



శివన్నగూడ గ్రామానికి చెందిన తాటికొండ రమేష్ రజిత దంపతుల కుమా రుడు మనికేష్ కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైదరా బాదులోని మెడికవర్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో చికిత్సపొందుతు న్నాడు. శివన్నగూడ శ్రీ నీలకంఠ రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి హాస్పిటల్ కి వెళ్లి మనికేష్ పరిస్థితి చూసి అతని రమేష్ కి పదివేలరూపాయలుఆర్థిక సహా యం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

**తిరుమమలగి, మేజర్ న్యూస్:**



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండ విదార్థులు ఆగస్టు 2025 సెషన్ లో ఐఐటీ మద్రాస్ యూనివర్సిటీ నుండి కృత్రిమ మేధస్సు,డేటా సైన్స్ కోర్స్ ను ఆన్‌లైన్ ద్వారా చదివి ఉత్తీర్ణులు అయిన బాష్పాల మల్లేశ్వరి, బేతు శ్రావ్య , యెల్లెంల పావని, యెల్లెంల శైలజ,పోతరాజు మనోజ్ఞ,గొడుగు ఉషా కిరణ్, కొండా ప్రణీత్ కుమార్, ఈరేంటి రాజేష్ లకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఐ శాంతయ్య సర్టిఫికెట్లు అందజేశారు కృత్రిమ మేధస్సు ,డేటా సైన్స్ నందు ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ కోర్సు గైడ్ వేముల వెంకటేశ్వర్లు, బొజ్జ నాగయ్య, బెదరకోట రాజు, బోల్ల రఘుపతి,పగిళ్ల సైదులు, యస్ డి దస్తగిరి, పోరెళ్ల వెంకన్న లు పాలుగొన్నారు.

## కంపచెట్ల తొలగింపు

**మునుగోడు,మేజర్ న్యూస్:**

మండలంలోని జక్కలవారిగూడెం నుండి మునుగోడు పెద్ద చెరువులోకి వచ్చే నార్కట్పల్లి రోడ్డుకు ఆనుకుని ఉన్న కల్లెడ కాలువలో చెట్లు, మొద్దులు చెత్త వంటివి పేరుకుపోయి ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నీటి ప్రవాహానికి పూర్తిగా తగ్గిపోయింది. గమనించిన మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న స్వయంగా తన సొంత ఖర్చుతో గురువారం జక్కలి వారిగూడెం నుంచే కాలువ శుభ్రపరిచే పనులను ప్రారంభించి, చెట్లు, మొద్దులు తొలగించేలా పనులు చేపట్టారు.సాయంత్రానికి కాలువ పూర్తిగా శుభ్రం కావడంతో నీరు ఎలాంటి అడ్డంకి లేకుండా మునుగోడు పెద్ద చెరువుల్లోకి సాఫీగా వెళ్ళాయి.దీంతో వెంకన్నను స్థానిక రైతులు ,ప్రజలు అభినందించారు.

# బీసీలు ఎంతో అంత రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమం ఆగదు

**సూర్యాపేట, మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంత రిజర్వేషన్ సాధించుకునే వరకు బీసీల ఉద్యమం ఆగదని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ లు అన్నారు. గురువారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చలమల్ల నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మౌన దీక్షలోవారు పాల్గొని మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంతే స్థాయిలో సీట్లు కేటాయించాలని ఓట్లు బీసీల వైతే రాజ్యాధికారం అగ్రవర్ణాలకు అవుతుందన్నారు. బీసీ జనాభా గత పది సంవత్సరాలలో గణనీయంగా పెరిగిందని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన జనాభా లెక్కల్లో పది శాతం తగ్గించి చూపించిందన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాదని రాష్ట్రంలో 60% ఉన్న బీసీలకు 60% రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. విద్యా ఉపాధి రాజకీయ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



బిసి సంఘాల నాయకులు బైరు వెంకన్న గౌడ్, అప్పం శ్రీనివాస్ రావు, నల్లగుంట్ల అయోధ్య,సిపిఎం జిల్లా నాయకులు మట్టిపల్లిసైదులు, ఆకుల లవకుశ, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, దంతాల రాంబాబు, నరేందర్, కోన మల్లయ్య, తప్పెట్ల శ్రీరాములు, నిద్ర సంపత్, నారబోయిన కిరణ్, ఆయా కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..

**నూతనకల్, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో సునీత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. అనంతరం ఎంపీపీ ఎస్ స్కూల్లో మధ్యాహ్న భోజనంకు సంబంధించిన స్టోర్ రూములను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.గ్రామంలోని రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి ప్రవళిక, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**



యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం పంచనారసింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారులు గర్భాలయ ద్వారాలు తెరిచి మూలవరులకు హారతినిచ్చి కొలిచారు. తులసి పత్రాలతో అర్చన చేపట్టారు. మహాముఖ మండపంలో అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప జెసేందుకు శ్రీ సుదర్శన నా రసింహ హెూమం నిర్వ హిం చారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు. సాయంత్రం అలంకార జోడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటనాలతో మాడవీధులలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభులను కొలుస్తూ ప్ర త్యేక ఆరాధన జరిపారు. దర్బారు సేవోత్సవంలో నిత్య ఆదాయం వెల్లడించారు.

## టై,బెల్టు,ఐడి కార్డుల పంపిణీ

**తిరుమలగిరి మేజర్ న్యూస్:**



తిరుమలగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ గుండాల మురళీధర్ అధ్యక్షన,తొండ గ్రామంలో, జడ్పీహెచ్ఎస్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాలలో సుమారుగా 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ డాక్టర్ రమేష్ నాయక్ , క్లబ్ ట్రెజరర్ బి సుందర్, లయన్ కందుకూరు కృష్ణమాచారి ,లయన్ గిరి గౌడ్ గ,లయన్ కాకి వెంకట్ రెడ్డి , లయన్ డి గణేష్ , లయన్ సిహెచ్ మురళి ,లయన్ బుక్క శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు ,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**నూతనకల్, మేజర్ న్యూస్:**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వర్షాలతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, సైదులు, నారాయణ, ఏడుకొండలు, వీరన్న, అవిలయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పరిశీలకుడిగా ఉస్మాన్ షేక్ నియామకం

**చింతలపాలెం, మేజర్ న్యూస్:**



సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతలపాలెం లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న ఉస్మాన్ షేక్ రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-17 బాల, బాలికల హ్యాండ్‌బాల్ క్రీడా పోటీలకు రాష్ట్ర పరిశీలకుడిగా నియమితులయ్యారు.గత సంవత్సరం కూడా ఉస్మాన్ షేక్ సిద్దిపేట జిల్లాలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్-14 బాల, బాలికల హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు పరిశీలకుడిగా సేవలందించారు. ఆయన శిక్షణలో సుమారు 70 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు, నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం. అంతేకాకుండా, ఆయన శిక్షణలో 1000 మందికి పైగా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో, 100 మందికి పైగా విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించగా, ఇద్దరు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం గర్వకారణం.ఆయన కృషికి గుర్తింపుగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారపరాజు శ్రీనివాస్ గారు, ఉపాధ్యాయులు డి. నారాయణ రావు, బి. శ్రీనివాస చారి, పి. శ్రీను, డి. నిర్మల కుమారి, కె. పద్మావతి, ఎండి. షాహిన్ బేగం, వై. సురేష్, పవన్, సరిత, సీఆర్పీ నాగయ్య, విజయ తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

**నూతనకల్, మేజర్ న్యూస్:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తహసిల్దార్ శ్రీనివాసరావు నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు,తేమ శాతాన్ని పరిశీలించి మాట్లాడుతూ నిర్వాహకులు ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యా బోధనపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,డి ఎం మల్లేష్, ఎఫ్ పి సి సీఈవో శైలజ, వివోఏ సరిత,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**రామన్నపేట, మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభలు నవంబర్ 8న నిర్వహించడం జరుగుతుందని మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. 1970లో సిఐటియు ఆవిర్భవించిన నుండి నేటి వరకు అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో దేశంలోనే అగ్రగామి కార్మిక సంఘంగా సిఐటియు పనిచేస్తుందని అన్నారు. కార్మికులకు నష్టం చేసే ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ కార్మికులకు ఐక్యం చేస్తూ రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో రైతు లకు అండగా నిలబడింది సిఐటియు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసు కొస్తుం దని లేబర్ కోడ్ రద్దుకయ్యి పోరాటం చేసింది సిఐటియు అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కలకుంట్ల శివ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నెల్లికంటి నరసింహ, నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్స%శీ% రవి, మార్గం భాగ్యమ్మ ,ఓర్సు నరసింహ, చంద్రయ్య, తూర్పునూరు యాదయ్య, మహంకాళి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 11 వ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు

తుంగతుర్తి, మేజర్ న్యూస్:




తుంగతుర్తి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 11వ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు 2025 గురువారం అట్టహాసంగా ప్రారంభమైనవి. జోనల్ ఆఫీసర్ అరుణకుమారి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తాసిల్దార్ దయానంద, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 67 8 తేదీలలో నిర్వహించనున్న స్పోర్ట్స్ లో సూర్యాపేట, యాదగిరి (భువనగిరి), జనగాం జిల్లాలోని గురుకుల పాఠశాల విద్యా ర్థినిలు పాల్గొంటారని తెలిపినారు. గతంలో కూడా జోనలేవలు స్పోర్ట్స్ నిర్వహించడం జరిగిందని ఇప్పుడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో రెండోసారి నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నా రు . తుంగతుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు నేషనల్ స్థాయిలో రాష్ట్రస్థాయిలో రాణించడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యా ర్థులు చేసిన మార్చి ఫాస్ట్ ,భారత నాట్యం నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మ బోనాలు సమ్మక్క సారక్క పండగల విశిష్టతను వివరిస్తూ నృత్యాలు చేసినారు. విద్యార్థులు భారత నాట్యం దుస్తులు ధరించి విగ్నేశ్వరుని డీజే పాటలకు నృత్యం చేస్తూ సందడి చేసినారు.ఈ కార్యక్రమంలో సిఐ నరసింహ రావు, ఎస్సై క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## శబరిమలకు మహా పాదయాత్రగా అయ్యప్ప స్వాములు

చింతపల్లి, మేజర్ న్యూస్:



గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శబరి కొండ అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతపల్లి మండలం, యాచారం మండలం కు చెందిన 8 మంది అయ్యప్ప స్వాములు శబరిమలకు మహా పాదయాత్రకు బయలుదేరారు. అయ్యప్ప మహా పాదయాత్ర సందర్భంగా వందలాది మంది స్వాములు కలిసి వారిని పంపించారు. అయ్యప్ప నామస్మరణతో పరిసరాలు మారుమ్రోగిపోయినాయి. అయ్యప్ప గురు స్వాములు మల్లోజు .జగతయ్య స్వామి,, మట్ట. జంగయ్య స్వామి, ప్రవీణ్ స్వామి అయ్యప్ప స్వాములు ఉన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టి నిరసన

మునుగోడు,మేజర్ న్యూస్:

బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి నాయకులు కళ్ళకు నల్ల రిబ్బన్ లు కట్టి మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజ్యాంగం సవరించడానికి ఒత్తిడి పెంచుతామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు సత్వరమే 42 శాతం అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుంటోజు వెంకటాచారి, సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాసం, జిల్లపెల్లి యాదయ్య, గంజి నరసింహారావు, మేకల కృష్ణయ్య, బొల్లం సత్యం, దాం వెంకన్న,పాలకూర లక్ష్మయ్య, దేవల మాలాద్రి, ఉడుత గణేష్, కొమ్ము లక్ష్మయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

చింతపల్లి, మేజర్ న్యూస్:



చింతపల్లిలోని ఆదర్శ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఎస్ఎఫ్జిల్లా కార్యదర్శి ముదిగొండ.మురళి కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం కేవలం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని అన్నారు,ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజురీయంబర్స్మెంట్ 8 వేల కోట్లు పైగా ఉన్నాయని దీనివలన పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ కార్యదర్శి వట్టేపు .శివకుమార్,దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ .శంశోద్దీన్ ,చింతపల్లి మండల అధ్యక్షుడు శివ పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో కూడా బస్ సౌకర్యం కల్పించాలి

గుండాల, మేజర్ న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామం నుండి జేబీఎస్ సికింద్రాబాద్ స్టేషన్ కు వయా సుద్దాల బ్రాహ్మణపల్లి బస్ సర్వీసును సెలవు దినాల్లో కూడా కొనసాగించుటకు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీకృష్ణని కలిసి వినతి పత్రం అందజేసిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్ తాజా మాజీ సుద్దాల గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యులు దంతూరి మల్లయ్య గౌడ్, తాజా మాజీ వార్డు సభ్యులు జంపాల భవ్య సోమన్న,మరియు బ్రాహ్మణ పల్లి బందారు సత్తయ్య, తదితర నాయకులతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని డిపో మేనేజర్ కృష్ణ మురళికి అందజేశారు.

## గురుకులంలో ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడలు

నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:



విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని పూర్వ విద్యార్థి, సైబర్ క్రైమ్ పోలీస్ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చే సిన శ్రవణ్ కుమార్ గురువారం ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని క్రీడల వల్ల విద్యార్థులు శారీరక బలంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. క్రీడ ల్లో రాణించిన వారు భవిష్యత్లో అన్ని రంగాల్లో రాణిస్తారని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలపై మక్కువ పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు. అథ్లెటిక్స్ 100మీటర్ల పరుగు పందెం విభాగంలో స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం గణేష్ ప్రథమ స్థానంలో నిలవగా. షాట్ పుట్ విభాగం లో ఎస్ ఓ ఈ అనంతారం పాఠశాల జట్టు,లాంగ్ జంప్ విభాగంలో మూసి పాఠశాల జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక కబడ్డీ పోటీలో చిలుకూరు, అనంతారం జట్లు పోటీ పడగా అనంతారం జట్టు విజయం సాధించింది. వాలీబాల్ పోటీలో నాగార్జునసాగర్, సూర్యాపేట జట్లు పోటీ పడగా నాగార్జునసాగర్ జట్టు విజయాన్ని అందుకుంది.కోకో క్రీడలో రాజంపేట, అవంతీపురం జట్లు పోటీ పడగా రాజపేట జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ సభ్యులు శివాజీ రాజ్, నాట్కో ఫార్మా అధికారి చంద్ర చంద్రశేఖర్, పాఠశాల ఏటీపీ సంతోష్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు జ్యోతి, అరుణ పి ఈ టి లు నరసింహ, జానకిరామ్, డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని గురువారం ప్రచారం చేయడం జరిగింది. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ గెలుపు ఖాయం అయింది మెజార్టీ కోసం ఎదురు చూస్తున్నాం అని ఆయన అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్. ముఖ్యర మహేష్. మేడమైన రాంబాబు.సిరి వేరు జ్ఞానేశ్వర్. జక్కుల వెంకన్న.జనగాంనరసింహ. పర్వతంసాయి. కిరణ్ కుమార్.పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

గుండాల, మేజర్ న్యూస్:



మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు,గుండాల మండలంలోని మరిపడిగ గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, కార్యక్రమంలో భాగంగా సుమారు 210 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ రెడ్డి రాజుల మల్లయ్య వెటర్నరీ అసిస్టెంట్ రాజు గోపాలమిత్రలు కిష్టయ్య ,నరేష్,సోమశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ప్రశాంత్ ఎంపిక

కనగల్, మేజర్ న్యూస్:



మండల కేంద్రంలోని శ్రీ అక్కినపల్లి వెంకటేశ్వరరావు మెమోరియల్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మండలి ప్రశాంత్ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు ధామస్య తెలిపారు. ఈనెల 7 ,8 ,9 ,10 తారీకులలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో జరుగు సీనియర్ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా టీం తరపున ఆడున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిక పట్ల ఫిజికల్ డైరెక్టర్ విజయ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# మురుగునీటిని పూర్తిగా శుభ్రం చేయించిన కమిషనర్

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**
చౌటుప్పల్ పట్టణం నందు పురాతనమైనదిగా ప్రధానమైన మురుగు కాలువ గాంధీ పార్క్ నుండి వెల్కం హెూటల్ మీదుగా హైవే రోడ్ తంగళ్ళపల్లి రోడ్ ప్రజా మరుగుదొడ్ల వరకు నిర్మించబడి ఉన్నది. ఇట్టి కాల్వ నందు ఇసుక ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, చెత్త చెదారము పేరుకుపోయి నీరు ప్రవహించకుండా ఆగిపోయినది. గౌరవ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఇట్టి కాలువను గత మూడు రోజుల నుంచి శుభ్రం చేయుటకై మున్సిపల్ సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేసి కాలువలో ఇరుక్కుపోయిన ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ జబ్బలు క్యాన్లు, చెత్తాచెదారం తొలగించి యధావిధిగా నీళ్లు పోయేలాగా చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఈ పనులను పర్యవేక్షిస్తూ పాత నాళాలపైన పెద్దవి మ్యాన్ హెూల్స్ నిర్మించవలసిందిగా వర్క్ ఇన్స్పెక్టర్కు ఆదేశిస్తూ,చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందిగా సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ జవాన్ అంజయ్య,సిబ్బంది రాములు బుచ్చమ్మ ,శంకరయ్య, చంద్రయ్య లు పాల్గొన్నారు.



# ఇసుక రీచ్‌లను పరిశీలించిన మైనింగ్ అధికారులు

**కనగల్, మేజర్ న్యూస్:**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మైనింగ్ ఏడి జాకబ్, ఏజీ బాలు కనగల్, బోయినపల్లి, ఎస్ లింగూటం గ్రామ పరిధిలోని ఇసుకరీచులను పరిశీలించారు. వరుసగా కురుస్తున్నవర్షాలకు కనగల్‌వరకు వరద ప్రవాహం కొనసాగుతున్న దరిమిలా ఆయా రీచ్ లో ఇసుకతవకాలు ఆటంకం కలుగుతుంది. ఈ క్రమంలోఇసుక కొడతాఏర్పడి ఇందిరా మహిళలనిర్మాణం పనులు నిలిచిపోయా యి. మరోపక్క బ్లాకు మార్కెట్లో ఇసుక ధరలు అమాంతం పెరుగుతున్నాయి. కాంటాక్ట్ కింద పదివేల ట్రిప్పుల ఇసుకను బుకింగ్ చేసుకుని పది రోజులపాటు యంత్రాల సాయంతో ఇసుకతో అనుమతులు ఇచ్చి ఇసుక సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఏడి జాక తెలిపారు. ఇసుక రీచుల వద్ద పరిశీలించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన వివరించారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**చివ్వేంల, మేజర్ న్యూస్.**



చివ్వేంల మండలం గుంజలూరు గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ,, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవం డప్పు నాదాలతో కలకలలాడుతోంది. గ్రామ వీధులను భక్తి రసమయం చేస్తూ, ప్రముఖ డప్పు కళాకారుల బృందం అద్భుత ప్రదర్శనతో అమ్మవారి ఆరాధనను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తోంది. ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ బొల్లికొండ సైదులు డప్పు మ్రోతలతో ఊరేగింపులను ఉర్రూతలూగిస్తున్నారు. ఆయన చేతుల్లో డప్పు ఒక్కో దెబ్బకు భక్తులు తన్మయత్వంలో మునిగిపోతూ, అమ్మవారి జైకారాలు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్‌తో పాటు గ్రామ పెద్దలు మరియు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు కళాకారులు కలిసి రాగ తాళలయలతో గ్రామాన్ని సంగీతమయం చేస్తున్నారు. ఈ డప్పు బృందం ప్రదర్శన ఉత్సవానికి ప్రాణవాయువుగా మారింది. గ్రామస్తులు ఈ కళాకారుల బృందాన్ని ఘనంగా సత్కరిస్తూ,వారి కష్టానికి గుర్తింపుగా ఆదరిస్తున్నారు. మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్ నేతృత్వంలోని డప్పు కళాకారులు ఈ మహెూత్సవాన్ని జీవంతంగా నిర్వహిస్తూ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతున్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు త్రినిటీ విద్యార్థులు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**



స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మల్లఖంబ్ పోటీలలో త్రినిటీ పాఠశాల నుండి పాల్గొన్న అండర్ 14 మరియు అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ 17 ఏళ్ల విభాగం (బాలురులో)శ్రీ హర్ష 17 ఏళ్ల విభాగం (బాలికల్లో) స్టాండ్ బై చిత్రాక్షి, అక్షిత 14 ఏళ్ల విభాగం( బాలురులో) బి. చరణ్ సాయి ,సిహెచ్. విగ్నేష్ ,స్టాండ్ బై యన్. వేద మానస్,14 ఏళ్ల విభాగం (బాలికలు) స్టాండ్ బై కే .ఆకాంక్ష .టీం ఛాంపియన్షిప్ గెలుచుకున్న 17 ఏళ్ల విభాగం (బాలికలు) నల్గొండ ద్వితీయ స్థానంలో నిలిచింది .17 ఏళ్ల విభాగం (బాలికలు) నల్గొండ ప్రథమ స్థానంలో నిలిచింది. 14 ఏళ్ల విభాగం (బాలురు) నల్గొండ ద్వితీయ స్థానంలో నిలిచింది. 17 ఏళ్ల విభాగం (బాలురు) నల్గొండ ప్రథమ స్థానంలో నిలిచింది. నేషనల్ సెలెక్ట్ అయిన వాళ్లు నేషనల్స్ లో కూడా మెడల్స్ తెచ్చుకోవాలి అని అదే విధంగా నేషనల్ సెలెక్ట్ కానీ వాళ్లు బాగా ప్రాక్టీస్ చేసి అత్యున్నత ప్రతిభ కనపరచాలని ముందు ముందు పోటీలలో నెగ్గాలి అని పాఠశాల ప్రిన్సిపల్ కమ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జుని మంజుల గారు ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవిబి కృష్ణరావు, మల్లఖంబ్ సమ న్వయ కర్తలు అనూష ,మౌనిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అయినా గోపాల్ ,కిరణ్, వెంకటేష్ ,నరేష్ ,కృష్ణమోహన్, స్వాతి ఈ విధమైన శిక్షణతో విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయిలలో ఉత్తమంగా నిలబెట్టాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**



చౌటుప్పల్ పట్టణంలోని లక్కారం ఎమ్మెల్యే గ కార్యాలయంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ నేతృత్వంలో ఏర్పుల రామలింగయ్య లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మాజీ పుర చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండలం అధ్యక్షులు బోయ దేవేందర్, తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్, బూతు కన్వీనర్ గంధం ఆంజనేయులు, సీనియర్ నాయకులు పరిదం శేఖర్, ముదంగుల యాదయ్య చిరుకూరి రంగారెడ్డి, పెద్దగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన జోనల్ స్థాయి క్రీడా పోటీల చిత్రమాలిక









# మునుగోడు బీజేపీ శ్రేణులు విస్తృత ప్రచారం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపే లక్ష్యంగా గురువారం మునుగోడు మండల బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ కమల గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం పొందిన ప్రగతిని ప్రజలకు వివరించారు. తెలంగాణలో బీజేపీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో లంకల దీపక్ రెడ్డి విజయం రాష్ట్ర రాజకీయాలకు దిశా నిర్దేశం అవుతుందని వారు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మునుగోడు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, కల్వకుంట్ల తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, నియోజవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య,మండల ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్,మండల నాయకులు పర్ని అంతిరెడ్డి, విరమల్ల పురుషోత్తం, బోలుగూరి కృష్ణ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

**వలిగొండ, మేజర్ న్యూస్ః**

అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా సమితి పిలుపుమేరకు గురువారం వలిగొండ వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించడం జరిగిందని ఏఐ వైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించే విధంగా ఆస్పత్రి ఉన్నప్పటిక మెడికల్ ఆఫీసర్ల కొరతతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందిగా మారిందని ఆయన అన్నారు ఆసుపత్రిలో ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఒకే డాక్టర్ అది కూడా దాదాపు 8 నెలల నుండి డిప్యూటేషన్ పైన డాక్టర్ విధులు నిర్వహిస్తున్నాడని ఆయన అన్నారు ఇంకా ఆసుపత్రిలో వాచ్మెన్ అటెండర్ లేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు ఇంకా కాంట్రాక్టు పద్ధతిలో ఉన్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అదేవిధంగా కుక్కకాటు కోతులు పాములకు సంబంధించి వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా మెరుగైన డయాగ్నస్ట్ పరికరాలను



బెడ్స్ ను కూడా పెంచాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి సుద్దాల సాయికుమార్ సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజ్ సలిగంజి కృష్ణ కుమార్ సోమేశ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు బిల్లును మంజూరు చేయాలి

**తుర్కపల్లి, మేజర్ న్యూస్**



ఇందిరమ్మ ఇల్లు బిల్లును మంజూరు చేయాలని తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన కుకుట్ల మల్లేశం గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధ మల్ల గ్రామంలో ఇల్లు నిర్మించుకునే క్రమంలో బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత ఫోటో తీసిన తర్వాత డబ్బులు నా అకౌంట్ లో జమ కాలేదని, అందుకు అధికారులు డబ్బులు నా అకౌంట్ లో అయ్యేంతవరకు ఇంటి నిర్మాణ పనులను ఆపవలసిందిగా తెలియజేసినారు.కానీ మెటీరియల్ మిగిలి ఉన్నందున సిమెంట్ గడ్డ కడుతుందని ఆత్రుతతో సజ్జల వరకు గోడలు నిర్మించుకున్నారని ఇట్టి క్రమంలో డబ్బులు ఎకౌంట్లో జమ కాలేదన్న ఆవేదనతో మనోవేదనకు గురై మద్యం సేవించి తొందరపాటుతో తాగిన మత్తులో స్థానిక తాసిల్దారు కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం చేసుకున్నానని అందుకు తప్పిదంగా భావించి తనను క్షమించి ఇందిరమ్మ ఇల్లు బిల్లును మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

## శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి క్షేత్రంలో జ్వాలాతోరణం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమం శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని రెండు కర్ర స్తంబాల మధ్య ఎండు గడ్డితో జ్వాలాతోరణం ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు శంకర్ గురూజీ ఏర్పాటు చేసి వెలిగించారు.ఆ జ్వాలా కింది నుంచి మూడుసార్లు శివపార్వతుల పల్లకిని మోసుకెళ్లారు. జ్వాలతోరణం డాటడం వాళ్ల సకల పాపాలు తొలిగి పుణ్యం లభిస్తుందని విశ్వసిస్తారు.కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కమిషనర్

**హాలియా , మేజర్ న్యూస్ః**



హాలియా మున్సిపాలిటీ పరిధిలో 4 వ వార్డు లో హమీదా బేగం కు కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇంటిని హాలియా మున్సిపల్ కమిషనర్ రామదుర్గ రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను మన నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ అందేలా చేస్తున్నారని,కావున ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని,ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు,వీరితో పాటుగా నాగార్జున సాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొహియుద్దీన్, అన్వరుదీన్ చేరుపల్లి ముత్యాలు,గోపిశెట్టి వెంకన్న, మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఇంచార్జి వెంకన్న,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## బేకరీ పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడి

**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్ః**




నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రక్కనే ఉన్నమణికంఠ బేకరీపై గురువారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి శాంపిల్ సేకరణ జరిపారు. కలెక్టర్ ఇలాత్రిపాటి ఆదేశాలమేరకుఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేకరీ నిర్వహిస్తున్న యజమాని ఇంట్లో కాలపరిమితి దాటిన ముడి పదార్థాలను వినియోగి స్తున్నట్లు గుర్తించామన్నారు. ఫంగస్ పట్టిన పదార్థాలు పాడైపోయిన గ్రుడ్లు, హానికారక రంగులను వినియోగిస్తున్నారని, ఎక్కడా నిబంధనలు పాటించడం లేదని ఆయన తెలిపారు. ప్రక్కనే గురుకుల పాఠశాల ఉండటంతో విద్యార్థుల ఆరోగ్యాలతోచెలగాటమాడుతున్నారని ఈ విషయంలో విద్యార్థులు జాగ్రత్త వహించాలని వాటి జోలికి పోవద్దని ఆయన అన్నారు . నిబంధనలు పాటించని ఈ బేకరీకి నోటీసులు జా చేసి నెలరోజులు సీజ్ చేస్తున్నట్లు అయన అన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామ శివారులో ఉన్న గురుకుల పాఠశాలను బాలల హక్కుల పరిరక్షణ సమితి కమిషన్ సభ్యులు సరిత ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల యొక్క విద్య నైపుణ్యాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వసతులు పరిశీలించి వసతులు మెరుగుపట్టుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. భోజన సదుపాయం తయారు చేసే విధానాలను నిర్వాహలకు వివరించడం జరిగింది. విద్యార్థులు మన ఆధీనంలో ఉన్నంతవరకు పాఠశాల యజమాని పూర్తి బాధ్యత అని సూచించడం జరిగింది. అంతకుముందు నార్కట్ పల్లి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతి బా పూలే బాలుర గురుకుల సంక్షేమ హాస్టల్లో తనిఖీ చేసిన జిల్లా వెల్ఫేర్ సోషల్ ఆఫీసర్ సరిత. వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రిన్సిపాల్ ప్రవీణ కు అన్నారు. విద్యార్థులతో సరిత మాట్లాడుతూ స్కూల్ యూనిఫామ్. బుక్స్.టీచర్లు మంచిగా బోధిస్తున్నారా.టైం కు భోజనాలు పెడుతున్నారాఅని అడిగి తెలుసుకున్నారు . కిటికీలు. దర్వాజాలు.బాత్రూం డోర్స్. 15 రోజులలో పని పూర్తి చేయాలని ఆమె ఉపాధ్యాయులకు తో అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి. ఐసిడిఎస్ జిల్లా అధికారి శ్రీమతి కృష్ణవేణి. నార్కట్ పల్లి మండల విద్యాధికారి కూకుంట్ల నరసింహ. ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు.పాల్గొనడం జరిగింది.

## రైతులకు టోకెన్లు పంపిణీ

**నూతనకల్, మేజర్ న్యూస్ః**



మండల కేంద్రంలోని ఎఫ్ పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నూతనకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు కొనుగోలు కేంద్రంలో గల ధాన్యం నాణ్యతను పరిశీలించారు.అనంతరం 17 శాతం తేమ కలిగిన ధాన్యం గల రైతులకు కాంటాలు వేయుటకు టోకెన్లను మంజూరు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన, తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి తదుపరి తూర్పార పట్టి తొందరగా తేమశాతం వచ్చే విధంగా చూసుకోవాలని, వర్షాలకు ధాన్యం తలవకుండా ఎప్పటికప్పుడు టార్పాలిన్ పట్టాలను కప్పి భద్రపరుచుకోవాలని, అన్ని విధాలుగా ధాన్యాన్ని రక్షించే ఏర్పాట్లు చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి బద్దం జ్యోతి, ఎఫ్.పి.సి సీఈవో శైలజ,ఇమ్మారెడ్డి రేణుక, మానస, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో కంప్యూటర్ ధ్వంసం

**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో గుర్తు తెలియని దుండగులు ఫర్నిచర్ ద్వంసం చేశారు.మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో కంప్యూటర్ ద్వంసం చేశారు. దుండగులు కార్యాలయం గేటు తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి ఫర్నిచర్ ద్వంసం చేశారు. మున్సిపల్ అధికారులు ఘటనపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. దగ్గరలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు..క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరిస్తున్నారు.అర్ధ రాత్రి దాటిన తరువాత మున్సిపల్ కార్యాలయంలో గేటు తాళం పగల గొట్టి లోపలికి ప్రవేశించి చోరీకి యత్నించిన సమయంలో ఫర్నిచర్,కంప్యూటర్ ద్వంసం చేసినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.